# వైసీపీ మాయమాటలతో కండువాలు కప్పారు...

## మేమంతా ఎప్పటికీ టీడీపీలోనే...

## ఎమ్మెల్యే వేగుళ్ల సమక్షంలో మళ్లీ టీడీపీ గూటికి వెంటూరు కార్యకర్తలు...



రాయవరం(జిఎస్ బి వార్త): రాయవరం మండలం, వెంటూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరారంటూ వచ్చిన కథనాలన్నీ తీవ్ర బూటకమని వెంటూరు గ్రామ టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో లంక నాగేంద్ర, ఖండవల్లి విజయ్ కుమార్, పూసపాటి బాబీ లకు టీడీపీ కండువాలు కప్పి మళ్లీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మీడియాతో మాట్లాడుతూ పని ఉందంటూ తమను నమ్మించి తీసుకెళ్ళిన వెంటూరు వైసీపీ నాయకులు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తుల ద్వారా బలవంతంగా వైసీపీ కండువాలు కప్పారని వివరించారు. ఈ విషయాన్ని తాము తిరిగి వచ్చిన వెంటనే గ్రామ టీడీపీ నాయకులకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. తమతో పాటు వైసీపీకి చెందిన ఆరుగురు కార్యకర్తలను కూడా టీడీపీ వారిగానే చిత్రీకరించి వైసీపీ కండువాలు కప్పడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోందని విమర్శించారు. తాము ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులమేనని, వైసీపీ నాయకులు ఇకనైనా ఇటువంటి మాయమాటలు, కుతంత్రాలు స్వస్తి చెప్పాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి రిమ్మలపూడి వేణుగోపాల దొర, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి కొప్పిశెట్టి మాధవరావు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు దేవళ్ళ వెంకట్రావు, పోతుల వీర్రాజు చౌదరి, మాజీ ఉపసర్పంచ్ సున్న ప్రదీప్, తాతపూడి రత్నం, వాసంశెట్టి శివ ప్రసాద్, ఖండవల్లి గణేష్ (వెంకటేష్) తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు నాటికి జిందాల్ పరిశ్రమ ప్రారంభం...

## రెండేళ్లలో రాష్ట్రంలోని అన్ని పరిశ్రమల పనులు పూర్తి

## జిందాల్ పరిశ్రమ పనుల పరిశీలనలో మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి



పెద్దాపురం, సెప్టెంబర్ 14, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంవద్ద చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే జిందాల్ పరిశ్రమ పనులు 2027 ఆగస్టు నాటికి పూర్తికానున్నట్టు రాష్ట్ర మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడించారు. ఆదివారం అయిన నిర్మాణంలో ఉన్న జిందాల్ పరిశ్రమ పనులను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త ఎందుకు పనికి రాకుండా పేరుకు పోయిందన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవిలోనికి వచ్చిన తర్వాత సాలిడ్ వేస్ట్ తో విద్యుత్ తయారు చేసేందుకు రాష్ట్రంలో ఆరు పరిశ్రమలను ప్రారంభించినట్లు చెప్పారు. కడప, కర్నూలు, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, కాకినాడ జిల్లాలలో ఈ పరిశ్రమలు చేపడుతుండగా కాకినాడ జిల్లాకు సంబంధించి పెద్దాపురం మండలంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ ద్వారా ప్రతిరోజు 1200 మెట్రిక్ టన్నుల చెత్తను వినియోగించి విద్యుత్ తయారీ చేపట్టనున్నట్లు చెప్పారు. విజన్ ఉన్న నాయకుడిగా 200 సంవత్సరాలకు సరిపడేటంత ముందు చూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పరిశ్రమలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ తరహా పరిశ్రమలు చైనాలో 1100, జపాన్లో 1000, అతి చిన్న దేశమైన సింగపూర్లో 7 పనిచేస్తున్నాయన్నారు. గతంలోని రాష్ట్రంలో ఈ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు చేపట్టగా రెండు ప్రాజెక్టులు మినహా గత ప్రభుత్వ నిలిపి వేసిందన్నారు. తిరిగి వాటిని ప్రస్తుతం ప్రారంభించి పనులు చేపడుతుండగా రానున్న రెండేళ్ల కాలంలో రాష్ట్రంలోని ఆరు ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు మంత్రి చెప్పారు. ఎన్జీబీ గైడ్లైన్స్ తో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ల వలన ప్రకృతి ఆరోగ్యవంతంగా ఉండడంతోపాటు విద్యుత్తు తయారీ ద్వారా రాష్ట్రానికి ఉపయోగపడుతుందని మంత్రి వివరించారు. ప్రతిరోజు మున్సిపాలిటీల నుంచి వచ్చే ఏడు వేల మెట్టు టన్నులు చెత్త, పంచాయతీల నుంచి వచ్చే వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించేందుకు ప్రత్యేక డంపింగ్ యార్డ్ లను ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. అలాగే రాష్ట్రంలో విశాఖపట్నం, కాకినాడ, శ్రీకాకుళం వంటి జిల్లాల్లో ఉన్న పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకుగాను ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో, టెలీ కాన్ఫరెన్స్ లు ఏర్పాటుచేసి వాటి పరిష్కారానికి మార్గదర్శకాలు చూపిస్తున్నట్టు మంత్రి నారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, నాయకులు నూనె రామారావు, జిందాల్ పరిశ్రమ యాజమాన్యం పాల్గొన్నారు.

# గోకవరంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



గోకవరంసెప్టెంబర్ 14 జి ఎస్ బి వార్త : మండల కేంద్రంఏజెన్సీ ము ఖ ద్వారం మేజర్ పంచాయతీ అయినా గోకవరం గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. మేజర్ పంచాయితీ అయిన గోకవరం గ్రామంలో వీధి వీధికి వినాయకుని ప్రతిష్ట జరిగింది మండలం మొత్తం మీద ఆయా గ్రామాల్లో 100 వినాయకవిగ్రహాలు వినాయక చవితిసందర్భంగా ప్రతిష్టించడం జరిగింది. మండలంలోని పలు గ్రామాల్లోబి భ క్తులు తెల్లవారుజామున లేచి త ల స్నానాలు ఆచరించి వినాయక ఆలయాలకు వెళ్లి వినాయకునికి పూజలు అభిషేకాలు నిర్వహించారు గోకవరం మండలం అంతా వినాయక సందర్భంగా భ క్తు ల సందడితో కొత్త రూపు దాల్చింది. ప్రతి ఒక్కరూ వినాయకలఅ లకు వెళ్లి పూజలు చేసి వి నాయకుని దర్శించుకుని అభిషేకాలు చేసుకుని వచ్చారు గోకవరం మండలం మొత్తం మీద నూతనంగా ఏర్పాటు చేస్తున్న వినాయక ఆలయాలకు బిజెపి నాయకుడు క శీబాల శ్రీనివాస్ లక్షలాది రూపాయలు సొమ్మును వివరాళంగా ఇవ్వడం జరిగింది

# గణపతిని పూజించడమే కాదు ఆదర్శంగా తీసుకోవాలి



గోకవరం సెప్టెంబర్ 14 జి ఎస్ బి వార్త : తల్లిదండ్రులను పూజించి సమస్త లోకాలలోని దేవ దానవ గరుడ గంధర్వ కిన్నెర కింపురుష యక్ష మానవాదులచే యుగయుగాలుగా తొలి పూజలు అందుకుంటున్న గణపతి చరిత్రను ప్రతి యువకులు తెలుసుకుని స్పూర్తిగా తీసుకొని ఆదర్శ పౌరుడిగా జీవించాలని విశ్వహిందూ పరిషత్తు రాజమండ్రి జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆది విష్ణు తెలిపారు లోకంలో తల్లిదండ్రులకు మించిన దైవం లేరని వారిలోనే సమస్త తీర్థాలు సమస్త క్షేత్రాలు ఉన్నాయని తల్లిదండ్రులే ఏ వ్యక్తికైనా దైవాలని గణాధిపత్యం కోసం జరిగినటువంటి పోటీ సందర్భంలో గణపతి రుజువు చేశారని కనుక ప్రతి ఒక్కరూ కూడా మొట్టమొదటిగా తల్లిదండ్రుల మాట జవదాటకుండా క్రమశిక్షణతో ఆదర్శంగా జీవించాలని తల్లిదండ్రులను పూజిస్తే సమాజంలో పూజలందుకుంటామని నిరూపించిన ఆదర్శమూర్తి గణపతి అని అటువంటి గణపతిని ఆరాధించే యువకులందరూ కూడా తల్లిదండ్రుల పట్ల వినయ విధేయతలు భయభక్తులు కలిగి క్రమశిక్షణ కలిగి ప్రవర్తించాలని గణపతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భారతీయ సంస్కృతిని సనాతన ధర్మాన్ని ప్రతిబింబించే విధంగా నిర్వహించి గణపతి అనుగ్రహాన్ని పొందాలని తెలియజేశారు

# గుచ్చిమి ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన నాగబాబు





పార్వతీపురం(జిఎస్ బి వార్త) : ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ నాగబాబు పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని గుచ్చిమి ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని ఆదివారం సందర్శించారు. పర్యటనలో భాగంగా గుచ్చిమి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో రావి, వేప మొక్కలను నాటారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రతీ ప్రదేశంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. పచ్చదనం పెంపుతోపాటు అటవీ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం ఏనుగుల సంరక్షణ కేంద్రంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించారు. అడవి ఏనుగుల సంచారాన్ని క్షేత్రస్థాయిలో ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారనే విషయాన్ని ఏనుగుల ట్రాకర్లను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మానవ--వన్యప్రాణి ఘర్షణల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి వన్యప్రాణులు--మానవుల మధ్య ఘర్షణలను తగ్గించేందుకు అటవీ శాఖ చేపడుతున్న ముందస్తు చర్యలను పార్వతీపురం డీఎఫ్ఓ ఎస్.వెంకటేష్, ఎఫ్ఆర్ఓ తదితర అధికారులు మ్యాప్ సహాయంతో నాగబాబు కి వివరించారు. ఏనుగులు సంచరించే అటవీ ప్రాంతాల్లో నెలకొన్న కఠినమైన భౌగోళిక పరిస్థితులు, వాటి కదలికలను పర్యవేక్షించడంలో ఎదురవుతున్న ఇబ్బందులును, క్షేత్రస్థాయి పరిస్థితులను తెలియజేశారు. ఏనుగుల సంరక్షణతోపాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది చేస్తున్న క్షేత్రస్థాయి కృషిని నాగబాబు అభినందించారు. కుంకీ ఏనుగులకు చెరకు, బెల్లం తినిపించిన నాగబాబు

అనంతరం గుచ్చిమి సంరక్షణ కేంద్రంలోని జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగుల మావటిలతోపాటు పశు వైద్యుడిని శ్రీ నాగబాబు గారు కలిశారు. ఏనుగుల ఆరోగ్యం, వాటి సంరక్షణ, ఆహారపు విధానం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుంకీ ఏనుగులకు రాగి, స్వీట్ కార్న్, చెరకు, బెల్లం వంటి ఆహారాన్ని తినిపించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సలహాదారుడు పి. మల్లికార్జున రావు, ఏపీసీసీఎఫ్ రాహుల్ పాండే, సీసీఎఫ్ బి.ఎన్.ఎన్. మూర్తి, విశాఖపట్నం సర్కిల్ సీసీఎఫ్ ఐ.కె.వి. రాజు, పార్వతీపురం మన్యం డిఎఫ్ఓ ఎస్. వెంకటేష్, విజయనగరం డిఎఫ్ఓ సోమసుందరంతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# 77 వేల కోట్లు మూలుగుతున్నాయి కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయండి రాష్ట్రాలకు కేంద్ర మంత్రి మన్నికు పిలుపు



గోకవరం సెప్టెంబర్ 14 జి ఎస్ బి వార్త : భవనం ఇతర నిర్మాణ రంగంలోని కార్మికులు (బిఓసిడబ్ల్యూ) సెస్సు రూపంలో 77 వేల కోట్లు మూలుగుతున్నాయి అని వాటిని ఖర్చు చేయాలని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది వారి కుటుంబాలకుఈ నిధులను కార్మికులకు పింఛను వారి కుటుంబాలకు దీర్ఘకాలిక సంక్షేమ సహాయ సామాజిక భద్రతకు ఓతమిచ్చే ఇతర కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరింది ఈ మేరకు ముంబైలో జరిగిన బివో సి డబ్ల్యూ జాతీయ సదస్సులో కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్నికు మాండివియా విజ్ఞప్తి చేశారు నిర్మాణ రంగా కార్మికులకు పింఛన్లతో పాటు గుర్తించిన ఇతర సంక్షేమ కార్యక్రమాలకు కూడా ఈ నిధులను వినియోగించుకోవాలని కోరారు నిధులు వినియోగంలో లోపాలను గుర్తించి సరి చేయాలి కార్మికులు దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి అని మాండవ్య అన్నారు నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాలలో కార్మికులకు భద్రతకు కూడా ఈ నిధులను వినియోగించుకోవాలన్నారు కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభ కరం ధ్లాజి సైతం ఇదే పిలుపునిచ్చారు వయోవృద్ధులైన కార్మికులకు పింఛన్లు వారి పిల్లల చదువులకు ఆరోగ్య సంరక్షణకు పని ప్రదేశాల్లో కార్మికుల భద్రతకు మహిళా కార్మికుల సానిటేషన్ సౌకర్యాలు ఇల్లు కట్టుకునే కట్టుకునేందుకు కూడా నిధులు వినియోగించాలని ఆమె తెలిపారు మరియు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పిలుపుమేరకు కార్మికుల రాష్ట్ర భవన ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి ఈ పథకాలన్నీ వర్తింపచేయాలని వైయస్సార్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి జాలెం రాము గారు కోరారు

# వినాయకుని దర్శించుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరంసెప్టెంబర్ 14 జి ఎస్ బి వార్త : వినాయక చతుర్థి సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక స్వగ్రామంలో గణేష్ మండపాలకు వెళ్లి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు గౌరవ శ్రీ జ్యోతుల నెహ్రూ గారు, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్, శివకేశువుల క్షేత్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీమతి జ్యోతుల మణి గారు దంపతులు

# ఘనంగా యాళ్ళ అబ్రహం పాల్ పదవీ విరమణ అభినందన సభ




గోకవరం సెప్టెంబర్ 14జి ఎస్ బీ వార్త : గోకవరం మండలం మల్లవరం డివిపిఆర్ స్కూల్ ఆవరణంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో యాళ్ళ అబ్రహం పాల్ పదవీ విరమణ అభినందన సభ ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ యాళ్ళ అబ్రహం పాల్ 17వ తారీఖు నవంబర్ 1962 వ సంవత్సరంలో తండ్రి యాళ్ళ ప్రసాదరావు మాస్టారు, తల్లి యాళ్ళ కాంతమ్మ మేడంకు 3వ సంతానముగా మల్ల వరంలో జన్మించి ఉన్నారని. అబ్రహం పాల్ మాస్టారు ఎలిమెంటరీ విద్య నుండి పదవ తరగతి వరకు మల్లవరం, పెద్దాపురం, భూపతిపాలెం, డివిపిఆర్ఏ యూపీ, ఏలేశ్వరం లోనూ, ఇంటర్ పెద్దాపురం మహారాణి కాలేజీలోనూ, డిగ్రీ కాకినాడ ఐడియల్ కాలేజీ లోను,బిఈడి 1990 సం.లో నెల్లూరు జిల్లా కావలి లో పూర్తి చేశారని. బిఈడి పూర్తి చేసి 1993 సం.లో స్వర్గీయ యాళ్ళ ప్రసాదరావు కాంతమ్మ స్థాపించిన డివిపిఆర్ఏ యూపీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా, 2020 లో స్కూల్ అసిస్టెంట్ ( సోషల్) ఇప్పటివరకు సుమారు 33 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసి ఉన్నారని. 1992 ఏప్రిల్ 27వ తేదీన అదే పాఠశాలలో పనిచేస్తున్న శారా సులోచన ని వివాహం చేసుకొని యున్నారు. వీరికి ఇరువురు సంతానం పెద్ద కుమార్తె షైని శ్రీపాల్ కెనడా దేశంలో రీసెర్చ్ ఇంజనీర్ గా ఉద్యోగం చేయుచున్నారు. రెండవ కుమార్తె సోఫీ శ్రీపాల్ ఎంబిబిఎస్ డాక్టర్ గా రాజమండ్రి బొల్లినేని హాస్పిటల్ లో పనిచేయుచున్నారు. అబ్రహం పాల్ 2025 సం.లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందియున్నారు. సైన్స్ ఫైర్ ఐటమ్స్ తయారు చేయుటకు మంచి ఆలోచనతో వర్కింగ్ మోడల్ తయారు చేయడం. యుటిఎఫ్ వారు ఏర్పాటుచేసిన సైన్స్ ఫైర్ లో రెండవ స్థానం,మండలంలో అనేకసార్లు ప్రథమ బహుమతులు సాధించడం లో వీరు కృషి ఎంతో ఉన్నతమైనదని, పోటీ పరీక్షలకు విద్యార్థులను తయారు చేయడం,బెత్తం వాడకుండా విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడంలో అబ్రహం పాల్ మాస్టర్ ఎవరూ సాటిరారు. హెడ్మాస్టర్ గా అనేక బాధ్యతలు ఉన్నప్పటికీ విద్యార్థులకు విద్యాబోధన బోధించని రోజంటూ లేదని, అందుకే విద్యార్థులకు ఒక మంచి ఉపాధ్యాయుడిగా నిలిచారని పలువురు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యుటిఎఫ్ నాయకులు,ఎస్ టి యు నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు అబ్రహం పాల్ మాస్టర్ ను శాలువాలతో, బొకేలతో, గజమాలలతో, మెమొంటోలతో, నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఓల్డ్ స్టూడెంట్స్ అందరూ కలిపి అబ్రహం పాల్ మాస్టర్ ను పువ్వులు జల్లుకుంటూ స్కూల్ నుండి ఇంటి వరకు తోడుక్కు ని వారి ప్రేమను చూపించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత యాళ్ళ అబ్రహం పాల్ మాట్లాడుతూ నా రిటైర్మెంట్ కార్యక్రమానికి సుధీర ప్రాంతాల నుండి విచ్చేసి, ఇట్టి రీతిగా నన్ను సన్మానించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు,ఆశీస్సులు తెలియజేశారు.

# సత్యదేవుని సన్నిధిలో గణనాధునికి ఘనంగా ప్రత్యేక పూజలు

## రత్నగిరిపై వైభవంగా వినాయక చవితి వేడుకలు



అన్నవరం,(జి ఎస్ బి వార్త),సెప్టెంబర్ - 14 : కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధానంలో సోమవారం వినాయక చవితి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సత్యదేవుని ప్రధానాలయం, అనివేటి మండపాన్ని వివిధ ఫలపుష్పాలు,మామిడాకులు, అరటి తోరణాలు, పాలవెల్లి, ప్రత్యేక విద్యుత్ అలంకరణతో రమణీయంగా అలంకరించారు. అనివేటి మండపంలో రెండు ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసి సత్యదేవుడు, అమ్మవారి ఉత్సవమూర్తులను, మరో ప్రత్యేక వేదికపై గణనాధుని మట్టి ప్రతిమను దేవస్థానం వైదిక బృందం ఆశీనులను గావించి, ప్రధానార్చకులు కోట సుబ్రమణ్య శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఋత్వికులు సత్యదేవుడు, అనంతలక్ష్మీదేవి సమక్షంలో ఆది దేవుడైన వినాయకునికి,గరిక పూజతోపాటు వివిధ ప్రత్యేక పూజలు, ధూప, దీప అర్చనలు మేళతాళాలు, వేద మంత్రోచ్ఛరణలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా వినాయకుని విగ్రహాన్ని ఆలయ అర్చకులు భాజాభజంత్రీల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు ఊరేగించారు. దేవస్థానం ఈఓ ఎన్. ఎస్. చక్రధరరావు పూజలలో పాల్గొని వినాయకున్ని దర్శించి, స్వామి ఆశీస్సులు పొందారు. ఈసందర్భంగా స్వామికి ఎంతో ప్రీతికరమైన ఉండ్రాళ్ళను నివేధించి, అనంతరం పూజలలో పాల్గొన్న భక్తులకు, దేవస్థానం సిబ్బందికి ఉండ్రాళ్ళ ప్రసాదాన్ని అందజేశారు. విఘ్నాలను తొలగించి, శుభాలను ప్రసాదించే పర్వదినం వినాయక చవితి కనుక అందరూ భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా వేడుకలను నిర్వహించుకోవాలని ఈసందర్భంగా ఈఓ చక్రధరరావు పేర్కొన్నారు. భారతీయ సంస్కృతికి మూలమైన హిందువుల పండుగలలో మొదటగా వచ్చేది వినాయక చవితి పండుగ. ఆది దేవునిగా కొలువబడే విఘ్నేశ్వరుని దివ్యాశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. పూజా కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు పాల్గొని గణనాథున్ని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ పర్చూరి కృష్ణప్రసాద్, సూపరింటెండెంట్ గంటా విష్ణు, గణపతి, బిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు. పలు విభాగాలలో వైభవంగా వినాయక చవితి వేడుకలు దేవస్థానంలోని ప్రసాదం, అన్నదానం, సత్రంగదులు తదితర పలు విభాగాల యందు వినాయక చవితి వేడుకలు ఆయా అధికారులు, సిబ్బంది వైభవంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు తొమ్మిది రోజుల పాటు వైభవంగా నిర్వహించి, చివరి రోజున అనివేటి మండపంలో ఏర్పాటు చేసిన వినాయకునితో పాటు పలు విభాగాలలో ఏర్పాటు చేసిన వినాయకుని ప్రతిమలను దేవస్థానం ఆధ్వర్యాన గ్రామంలో ఘనంగా ఊరేగించి, పంపాలో నిమజ్జనం గావిస్తారు.

# వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు



గోకవరం సెప్టెంబర్ 14 : జి ఎస్ బి వార్త వినాయక స్వామి ఆశీస్సులు ప్రజలపై నిండుగా ఉండాలని, వినాయక చవితి సందర్భంగా గోకవరం మండల ప్రజలకు శుభాకాంక్షలు అందించిన గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు. సోమవారం నాడు వినాయక చవితిని పురస్కరించుకొని గోకవరం మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి గణేష్ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులందరూ సుభిక్షంగా ఉండాలని, పంటలు బాగా పండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. పూజా కార్యక్రమంలో పలు ఆలయ అర్చకులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# భాగ్యనగరంలో సప్పా దుర్గాప్రసాద్ కు అరుదైన బిరుదుల ప్రధానం

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ : నాట్యాచార్య సప్పా దుర్గాప్రసాద్ కు హైదరాబాద్ లో అరుదైన బిరుదులతో సత్కరించారు. స్వర్ణ నరసింహ తలాటం, నర్తన సింహ బిరుదు ప్రధానం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్యా నిత్యానందరావు, వంశి ఇంటర్నేషనల్ వంశీ రామరాజు, కిన్నెర రఘురాం,సినీ నటులు కృష్ణవేణి, సినీ డైరెక్టర్ సత్య రెడ్డి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ చైర్మన్, డాక్టర్ వెంకటాచారి, సినీ కథానాయక కుమారి వందనా రెడ్డి, కథక్ కళాక్షేత్ర పండిట్ అంజుబాబు తదితరులు హాజరయ్యారు. స్వర్ణ నరసింహ తలాటం, నర్తన సింహ బిరుద ప్రధానం, పట్టు వస్త్రాలు,గజమాల నిలువెత్తు సన్మాన పత్రం, పూల మాలలతో. శాలువాలతో హైదరాబాదులోని పలువురు ప్రముఖుల చేతుల మీదుగా సన్మానించారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిర్విరామంగా సప్పా వారి శిష్యులు, ప్రశిష్యులు భరతనాట్యం,ఆంధ్ర నాట్యం, ఆలయనృత్యం, పేరిణి ప్రదర్శించారు.



## గిరిజన పాఠశాలలో విద్యార్థిని గర్భం.. ముగ్గురు సిబ్బంది సస్పెండ్



అడ్డతీగల(జిఎస్ బి వార్త) : పోలవరం జిల్లా అడ్డతీగల గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని గర్భం దాల్చిన ఘటనపై ఏపీ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. విధుల్లో నిర్లక్ష్యం వహించిన హెచ్ఎం శాంతమతి, వార్డెన్ విజయగంధం, టీచర్ లోవమ్మలను సస్పెండ్ చేసింది. ఈ దారుణానికి ఒడిగట్టిన పాఠశాల వంట మనిషి మంగరాజుపై పోక్సో (పోక్సో ) చట్టం కింద కేసు నమోదు చేశారు. బాధితురాలికి వైద్య సహాయం, కౌన్సెలింగ్ అందిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ కొనసాగుతోందని గిరిజన సంక్షేమ శాఖ డీడీ తెలిపారు.

## మండపేట పురపాలక సంఘంలో 36 వార్డులు...

### 49,059 ఓటర్లు... మహిళలదే పైచేయి.. బీసీ లే అత్యధికం....




మండపేట (జిఎస్ బి వార్త): మండపేట పురపాలక సంఘ పరిధిలోని 36 వార్డులకు సంబంధించిన ఓటర్ల వివరాలు ఆసక్తికరంగా ఉన్నాయి. పురపాలక సంఘ పరిధిలోని మొత్తం 36 వార్డుల్లో కలిపి 49,059 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 23,239 మంది కాగా, మహిళా ఓటర్లు 25,820 మంది ఉన్నారు. పురుషులతో పోలిస్తే మహిళా ఓటర్లు 2,581 మంది అధికంగా ఉండటం విశేషం. వార్డుల వారీగా, సామాజిక వర్గాల వారీగా పరిశీలిస్తే బీసీ ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. మొత్తం బీసీ ఓటర్లు 27,344 మంది కాగా, ఎస్సీ ఓటర్లు 5,334 మంది, ఓసీ ఓటర్లు 16,045 మంది, ఎస్టీ ఓటర్లు 336 మంది ఉన్నారు. బీసీల్లో 27,344 మంది.... మొత్తం ఓటర్లలో బీసీ వర్గానికి చెందిన వారు 27,344 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 12,915 మంది, మహిళలు 14,429 మంది. బీసీ వర్గంలోనూ మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే 1,514 మంది అధికంగా ఉంది. దీంతో మండపేట పురపాలక సంఘ ఎన్నికల్లో బీసీ ఓటర్ల సంఖ్య కీలకంగా కనిపిస్తోంది. ఓసీ ఓటర్లు 16,045.... ఓసీ వర్గానికి చెందిన ఓటర్లు మొత్తం 16,045 మంది. వీరిలో పురుషులు 7,695 మంది, మహిళలు 8,350 మంది ఉన్నారు. ఓసీ వర్గంలో కూడా మహిళా ఓటర్లు 655 మంది అధికంగా ఉన్నారు. ఎస్సీ ఓటర్లు 5,334... ఎస్సీ వర్గానికి సంబంధించి మొత్తం 5,334 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 2,469 మంది, మహిళలు 2,865 మంది ఉన్నారు. ఎస్సీ వర్గంలో మహిళా ఓటర్లు పురుషుల కంటే 396 మంది ఎక్కువగా ఉన్నారు. ఎస్టీ ఓటర్లు 336... ఎస్టీ వర్గానికి చెందిన ఓటర్లు మొత్తం 336 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 160 మంది, మహిళలు 176 మంది ఉన్నారు. ఈ వర్గంలోనూ మహిళా ఓటర్ల సంఖ్య 16 మంది అధికంగా ఉంది.

36 వార్డుల్లో ఓటర్ల వివరాలు... : వార్డు వారీగా పరిశీలిస్తే ఓటర్ల సంఖ్యలోనూ గణనీయమైన తేడాలు కనిపిస్తున్నాయి. 31వ వార్డులో అత్యధికంగా 1,558 మంది ఓటర్లు ఉండగా, 23వ వార్డులో అత్యల్పంగా 1,127 మంది ఓటర్లు ఉన్నారు. 9వ వార్డులో ఎస్సీ ఓటర్ల సంఖ్య 1,497 మంది ఉండగా, 8వ వార్డులో 1,305 మంది ఎస్సీ ఓటర్లు ఉన్నారు. 31వ వార్డులో మొత్తం 1,558 మంది ఓటర్లు ఉండగా, ఎస్టీ ఓటర్లు 0, ఎస్సీ ఓటర్లు 183 మంది, బీసీ ఓటర్లు 1,177 మంది, ఓసీ ఓటర్లు 198 మంది ఉన్నారు. 32వ వార్డులో మొత్తం 1,479 మంది ఓటర్లు ఉండగా, ఎస్టీ వర్గానికి చెందిన 119 మంది ఉండటం గమనార్హం. 9వ వార్డులో మొత్తం 1,526 మంది ఓటర్లు ఉండగా, ఎస్సీ ఓటర్లు 1,497 మంది ఉండటం ఆ వార్డులో సామాజిక వర్గాల వారీగా ఓటర్ల కూర్పును స్పష్టంగా తెలియజేస్తోంది. అదేవిధంగా 8వ వార్డులో మొత్తం 1,520 మంది ఓటర్లలో ఎస్సీ వర్గానికి చెందిన 1,305 మంది ఉన్నారు.

మహిళా ఓటర్లదే ఆధిక్యం... మండపేట పురపాలక సంఘంలోని మొత్తం 49,059 మంది ఓటర్లలో 25,820 మంది మహిళలు, 23,239 మంది పురుషులు ఉన్నారు. ప్రతి ప్రధాన సామాజిక వర్గంలోనూ మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే ఎక్కువగా ఉండటం విశేషం. దీంతో రాబోయే పురపాలక రాజకీయ పరిణామాల్లో మహిళా ఓటర్ల పాత్ర కూడా కీలకంగా మారే అవకాశం ఉంది.

సామాజిక వర్గాల వారీగా మొత్తం ఓటర్లు... ఎస్టీ: 336 మంది – ఎస్సీ: 5,334 మంది
బీసీ: 27,344 మంది – ఓసీ: 16,045 మంది – మొత్తం: 49,059 మంది

మొత్తంగా మండపేట పురపాలక సంఘంలోని 36 వార్డుల్లో 49,059 మంది ఓటర్లు ఉండగా, వారిలో బీసీ ఓటర్లే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. అలాగే మొత్తం ఓటర్లలో మహిళలు పురుషుల కంటే ఎక్కువగా ఉండటం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. వార్డుల వారీగా సామాజిక వర్గాల ఓటర్ల కూర్పు రానున్న రాజకీయ పరిణామాలు, స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల విజయావకాశాలను ప్రభావితం చేసే అంశంగా మారనుంది.

## జెమ్స్ స్కూల్‌లో వినాయక చవితి వేడుకలు...



కోరుకొండ సెప్టెంబర్ 14 (జిఎస్ బివార్త) : వినాయక చవితి వేడుకలను జెమ్స్ స్కూల్ నందు సోమవారం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, మట్టితో స్వయంగా తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఒక్క విద్యార్థి ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, పర్యావరణ పరిరక్షణపై అవగాహనను చాటుకున్నారు. "మట్టితో గణపతిని తయారు చేద్దాం... మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణ కాలుష్యాన్ని నివారిద్దాం!" ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లిడి చంటిరెడ్డి, ప్రిన్సిపల్ వీ. అను , ఇన్‌చార్జ్ శ్వేత, సాయి, వసంత్, గాయత్రి, చిక్కిరెడ్డి రాజబాబు తదితరులు పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేశద్రోహి హమారా ప్రసాద్ కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల డిమాండ్

అన్నవరం, (జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ -14. ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాక్యలు చేసిన హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలనిస్థానిక దళిత నాయకులు డిమాండ్ చేసారు. అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవను విస్మరిస్తూ, ఆయనకు ప్రపంచ దేశాల నుండి వస్తున్న ఆదరణను ఓర్వలేని హమారా ప్రసాద్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులు అంబేద్కర్ కీర్తిని పాడుచేసే విధంగా 'కల్పిత నాయకుడు' అనే పుస్తకం రాయడంపై అన్నవరంలోని దళిత సంఘాల నాయకులు, పెద్దలు మరియు జైభీమ్ యూత్ వారు స్థానిక అన్నవరం పోలీస్ స్టేషన్ లో హమారా ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో న్యాయవాది, మానవ హక్కుల సంఘ సభ్యులు, బత్తుల రవికుమార్, మాజీ వార్డ్ మెంబర్ తాటిపాక కృష్ణ, యూత్ ప్రెసిడెంట్ తాటిపాక శ్రీను, రాజేష్, న్యాయవాది రాజాల సీతారామరాజు, బోడపాటి రాజా, రాయి శ్రీను, పోట్లకాయల రమణ, చంటి, పెద్దలు మరియు జైభీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం




వినాయక చవితి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం అయినవిల్లి సెప్టెంబరు 14 ( జి ఎస్ బి వార్త )లి వినాయక చవితిని పురస్కరించుకొని కోనసీమలో పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి ముఖ్యంగా స్వయం భూ గా వెలసిన అయినవిల్లి విగ్నేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిట లాడింది భక్తులు క్యూ లైన్ లో నిలబడి స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది దేవాలయాన్ని పుష్పాలతో అలంకరించడం జరిగింది ముఖ్యంగా చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది తెల్లవారుజాము నుంచి సుమారు 20,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్, ఆలయ కమిటీ, కమిషనర్ సత్యనారాయణ రాజు భక్తులకు కావలసిన సౌకర్యాలను అందించడం జరిగింది.

## అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ గంటి హరీష్



అయినవిల్లి సెప్టెంబర్ 14( జి.ఎస్.బి వార్త ):లివినాయక చవితి పర్వదినం సందర్భంగా అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధుర్ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ కి ఆలయ చైర్మన్, అర్చకులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అయినవిల్లి స్వామివారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అయినవిల్లి ఆలయంలో అన్నవరం ఈఓ



అన్నవరం, (జి ఎస్ బి వార్త),సెప్టెంబర్ - 14 : కోనసీమ జిల్లా అయినవిల్లిలో స్వయంభుగా వెలసిన వరసిద్ధి వినాయకుని సన్నిధికి సోమవారం అన్నవరం దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు ప్రత్యేక విధుల నిమిత్తం విచ్చేసారు. వినాయక చవితి పురస్కరించుకొని అసంఖ్యాకంగా ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పనకు అన్నవరం దేవస్థానం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్ ఎస్ చక్రధరరావుకు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రత్యేక విధులు కేటాయించింది. ఈసందర్భంగా ఆయనకు అయినవిల్లి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చక్రధరరావు వినాయక స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆస్థాన వేధ పండితులు ఆయనకు ఆశీర్వచనం గావించి వేధాశీస్సులు అందజేశారు. అయినవిల్లి దేవస్థానం అధికారులు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం, ఫొటో అందజేశారు. భక్తులకు అందుచున్న సౌకర్యాలు పరిశీలించి, చక్రధరరావు పలు సూచనలు చేసారు.

## బీజేపీ యువమోర్చా జిల్లా పదాధికారుల సమావేశం



కాకినాడరూరల్ , (జిఎస్ బి వార్త ): కాకినాడ రూరల్ నియోజకవర్గం వాక్కులపూడి గ్రామంలో భారతీయ జనతా పార్టీ యువమోర్చా కాకినాడ జిల్లా పదాధికారుల సమావేశం కాకినాడ జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ యువమోర్చా కాకినాడ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులను నియమించారు. కాకినాడ రూరల్--2 మండల బీజేపీ అధ్యక్షులు బల్ల సుధాకర్ , కాకినాడ రూరల్--2 మండల యువమోర్చా అధ్యక్షులుగా శ్రీ కోట శ్రీనుబాబును నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ యువమోర్చా గోదావరి జోన్ ఇన్‌చార్జ్ శ్రీ కొండేటి ఈశ్వర్ గౌడ్ , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువమోర్చా ఇన్‌చార్జ్ చిత్ర పాపారావు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహించనున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంపై సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై చర్చించారు. సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి గారి జన్మదినోత్సవం సందర్భంగా పిఠాపురంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు నిర్వహించనున్న సేవా చిత్ర కార్యక్రమంలో యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 7న జరగనున్న సేవా జ్యోతి యాత్రకు ప్రతి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా కాకినాడ జిల్లా అధ్యక్షులు ఇమ్మంది లక్ష్మీ పార్థసారథి ప్రధాన కార్యదర్శులు ఏనుగుల లచ్చుబాబు, జట్ల దుర్గా చైతన్య సాయి , మధు, బెక్కం సుబ్రహ్మణ్యం, కిందట సత్యనారాయణ, ఆనంద్, కాకినాడ రూరల్--2 మండల బీజేపీ అధ్యక్షులు బల్ల సుధాకర్, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసిసిబి నిధుల గోల్‌మాల్‌పై తీవ్ర విమర్శలు...!

### నిబంధనలకు విరుద్ధంగా నెలకు వేతనాలు పెంచారంటూ దవులూరి ధ్వజం



సామర్లకోట, సెప్టెంబర్ 14, జి ఎస్ బి వార్త : డిసిసిబి ఉద్యోగుల వేతనాల నిధులు గోల్మాల్ భారీ స్థాయిలో జరిగిందని, దానిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని పెద్దాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దవులూరి దొరబాబు తీవ్రంగా డిమాండ్ చేశారు. సామర్లకోట పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)పై పలు ఆరోపణలు గుప్పించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఈ ఏడాది జూలై 1న ఒకే రోజు 3 నెలల వేతనాలు డ్రా చేశారన్న ఆరోపిస్తూ దానికి సంభందించి 52 బ్రాంచ్‌ల సిసిటివి ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. పిఠాపురం పరిధిలోని కొడవలి గ్రామంలో చారిత్రక బౌద్ధ ప్రాంతంలో అక్రమ మైనింగ్‌ను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ త్వరలో వైయస్సార్‌సిపి శ్రేణులతో కలిసి డిసిసిబి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా తాను హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఇళ్ల నిర్మాణాల విషయంలో అవాస్తవ ఆరోపణలు చేశారని, దానిపై తాను ఏ విచారణకైనా సిద్ధమని దొరబాబు ప్రకటించారు. "నువ్వు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దగ్గరికి వెళ్తావో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గరికి వెళ్తావో లేదంటే సిట్ విచారణ పెడతావో, సిబిఐ విచారణ పెడతావో ఎక్కడికైనా వెళ్లినా నేను అన్ని విచారణలకు సిద్ధం" అని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి కి దొరబాబు సవాలు విసిరారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, వైసిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సేపెని రూప సురేష్, పట్టణ అధ్యక్షురాలు పాలిక కుసుమ చంటిబాబు, పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పలు సెంటర్లలో గణపతి ఉత్సవాల్లో ప్రతిష్ఠించిన వివిధ రూపాలలో గణపతి విగ్రహాలు








Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.